కరవాక వంతెన నిర్మాణానికి కార్యాచరణ

ప్రజాశక్తి - మామిడికుదురు

శివారు ప్రాంతాలైన గోగన్నమఠం - కరవాకలను కలుపుతూ శంకరగుప్తం డ్రెయిన్‌పై వంతెన నిర్మాణం గురించి కార్యాచరణ రూపొందిస్తున్నామని రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ అన్నారు. ఆయన వంతెన నిర్మాణ స్థలాన్ని మంగళవారం పరిశీలించారు. 2019లో అప్పటి టిడిపి ప్రభుత్వ ప్రభుత్వ హయాంలో వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 2024లో మళ్లీ కూటమి ప్రభుత్వము ఏర్పాటుతో వంతెన నిర్మాణం పై సంబంధిత అధికారులతో కలిసి ఎంఎల్ఎ సమీక్ష నిర్వహించారు. రెండు గ్రామాల ప్రజలతో ఆయన మాట్లాడారు. వంతెన నిర్మాణానికి కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కరవాక గోగన్నమఠం సర్పంచులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న ఎంఎల్ఎ దేవవరప్రసాద్

ధరా'వళి'

- గతేడాదితో పోలిస్తే 20 శాతం వరకు పెరిగిన టపాసుల ధరలు
- మూడు రోజుల నుంచి జోరుగా వ్యాపారం
- ఏది కొందామన్నా రూ.100 పైనే

ప్రజాశక్తి - రాజోలు

టపాసుల ధరలు పేలిపోతున్నాయి. గతేడాదితో పోలిస్తే అన్ని ధరలు 20 నుంచి 30 శాతం వరకు పెరిగాయి. ఏది కొందామన్న రూ.100పైనే ఉంది. రూ.1000 తీసుకెళ్తే చిన్న క్యారీ బ్యాగ్ కూడా నిండడం లేదు. దుకాణాలకు వెళ్లితే ధరలు చూసి చెమటలు పడుతున్నాయి. అగ్గిపెట్టె నుంచి థౌజండ్ వాలా వరకు అన్ని ధరలు పేలుతున్నాయి. ల్యాబర్, ట్రాన్స్‌పోర్టు, పన్నులు, దుకాణ అద్దెలు, కెమికల్స్ ధరల పెరుగుదల టపాసులపై పడిందని, అందుకే ధరలు పెరిగాయని వ్యాపారులు చెప్పుతున్నారు. అయితే ప్రస్తుతం లైసెన్స్ దుకాణాల్లోనే విక్రయాలు సాగుతున్నాయి. తాత్కాలిక లైసెన్స్‌తో గ్రామాలు, పట్టణాల్లో అమ్మే దుకాణాలు ఒక్కొక్కటిగా పెడుతున్నారు. ఈ వ్యాపారులంతా హోల్‌సేల్ దుకాణాదారుల నుంచి కొనుగోలు చేసి దుకాణాలు వేసి అమ్ముతుంటారు. ఈ కారణంగా ధరలు ఎలా ఉంటాయో చూడాల్సి ఉంది. ప్రస్తుతం హోల్ సేల్ వ్యాపారుల వద్దే ధరలు పేలుతుండటంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు టపాసులు కాల్చాలగా ?అన్న సందేహంలో పడ్డారు.

జిల్లాలో రూ.కోట్లలో వ్యాపారం

జిల్లాలో దీపావళి పండుగ చాలా ఘనంగా జరుపుకుంటారు. ప్రతి ఇంట్లో ఏదో బాణసంచా మోత వినిపిస్తుంది. డబ్బులు లేకపోయినా అప్పు చేసి పండుగ జరుపుకుంటారు. ఈ కారణంగా వ్యాపారం ప్రతి ఏటా కోట్లలో జరుగుతుంది. జిల్లాలో లైసెన్స్ దుకాణాలు అత్యధికంగా రామచంద్రపురం, మండపేట, రావులపాలెం, అమలాపురం, కొత్తపేట, సఖినేటిపల్లి ప్రాంతాల్లో ఉన్నాయి. ఇవి కాకుండా పండుగ మూడు రోజులు తాత్కాలిక లైసెన్స్ పొంది ఏర్పాటు చేసే సంఖ్య కూడా ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంగా వ్యాపారం కూడా పెద్ద మొత్తంలో జరుగుతుంది. ఈసారి డిమాండ్ ఉంటుందని భావించి వ్యాపారులు పెద్ద ఎత్తున స్టాక్ పెట్టారు. వాతావరణం కూడా అనుకూలంగా ఉండటంతో మూడు రోజుల నుంచి జోరుగానే వ్యాపారం సాగుతుంది.

బాణసంచా దుకాణం

ఉండే చిన్న బాక్స్ రూ.60 నుంచి 80 ఉంది. గతేడాది రూ.40 నుంచి 60 మధ్య ఉండేది. అదే పెద్దవి అయితే మంచి కంపెనీ రూ.300 వరకు పలుకుతుంది. తాళ్లు చిన్న పెట్టె రూ.40, పెద్దవి రూ.80, సీమటపాసులు చిన్నవి బాక్స్ రూ.50 పలుకుతోంది. భూ చక్రాలు గతేడాది రూ.70 నుంచి రూ.80 ఉండేది. ఇప్పుడు రూ.100 నుంచి రూ.120 దాకా ఉంది. 5000 వాలా బాంబు దండ గతంలో రూ.1200 నుంచి రూ.1300 ఉండేది. ఇప్పుడది రూ.1500 నుంచి రూ 1800 పలుకుతోంది. 1000 వాలా మంచి రకం గతంలో రూ.2 వేలు ఉండేది. ఇప్పుడు రూ.2500 ఉంది. ఇందులో సాదా రకం రూ.1800 ఉంది. ఇలా అన్ని రకాల ధరలు 20 నుంచి 30 శాతం వరకు పెరిగాయి.

కొండెక్కాయి. గతంలో 1500 రూపాయలవి కొనుగోలు చేస్తే కుటుంబమంతా ఆనందంగా పండుగ చేసుకునేవాళ్లమని, ఇప్పుడు రూ.మూడు వేలు వెచ్చించినా కూడా కొనలేని పరిస్థితి నెలకొందని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరల పెరుగుదల కారణంగా బాణసంచా అమ్మకాలు సక్రమంగా సాగడం లేదని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏటా పెరుగుతున్న బాణసంచా ధరలను అదుపు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ధరలు ఇలా....

దీపావళిలో ఎక్కువగా పిల్లలు ఇష్టపడి కాల్చే కాకరపువ్వొత్తులు సాదా బాక్స్ ధర మంచి కంపెనీ అయితే రూ.90 నుంచి రూ.110 ఉంది. గత ఏడాది రూ.60 నుంచి 70 ఉండేది. చిచ్చుబుడ్డులు చిన్నవి పది

ఏటా పెరుగుతున్న ధరలు

జిఎస్‌టి ఇతర కారణాలతో బాణసంచా ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోతున్నాయి. పిల్లల సరదా కోసం తమ బడ్జెట్‌కి అనుగుణంగా టపాకాయలు కొనుగోలు చేస్తున్నారు. కాకర పువ్వొత్తులు, చిచ్చుబుడ్లు, తారాజువ్వలు ఇలా అన్నింటి ధరలు

ధరలు స్వల్పంగా పెరిగాయి

గత ఏడాదితో పోలిస్తే ధరలు స్వల్పంగా పెరిగాయి. కెమికల్స్, ట్రాన్స్‌పోర్టు, అద్దెలు, కూలీల ఖర్చులు పెరగడంతో తయారీలోనే ప్రభావం కనిపించింది. కొన్ని వస్తువుల ధరలు స్వల్పంగా పెరిగితే మరికొన్ని రకాల ధరలు 10 నుంచి 20 శాతం పెరిగాయి. విక్రయాలు పూర్తిగా వాతావరణం మీదే ఆధారపడి ఉంటాయి. అనుకూలంగా ఉంటే పూర్తిగా సేల్ అవుతాయి.

- ఎం.శ్రీవెంకటేశ్వరరావు, లైసెన్స్ వ్యాపారి,అమలాపురం

నైపుణ్య గణనను పటిష్టంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న నైపుణ్య గణన కార్యక్రమం మార్గదర్శ కాల ప్రకారం పటిష్టంగా నిర్వ హించాలని జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి పేర్కొన్నారు. మంగళవారం జిల్లాస్థాయిలో న్యూమరేటర్లకు మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ 22 మండలాల నుండి ఒక్కొక్క మండలానికి ఇద్దరు చొప్పున 44 సిబ్బందిని, నాలుగు మున్సిపాలిటీల నుండి ఇద్దరు చొప్పున 8 మందిని నియమించి శిక్షణ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఇప్పటికే నైపుణ్య గణన పైలెట్ ప్రాజెక్టు మంగళగిరి నుంచి శ్రీకారం చుట్టారన్నారు. సచివాలయాల పరిధిలో నైపుణ్య గణన సేకరణకు సంబంధించిన లాగిన్ ఇచ్చామన్నారు. ఈ శిక్షణానంతరం వీరు సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇస్తారని ఆమె స్పష్టం చేశారు. ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబాలలో 15 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మధ్య వయసు గల వారి వివరాలను సేకరించడం తోపాటు వారి ఆసక్తికి అనుగుణంగా ఎటువంటి ఉద్యోగం, శిక్షణ, స్వయం ఉపాధి, సొంత వ్యాపారం అవసరమా అనే కోణంలో వివరాలంది వారి యొక్క అవసరాలు ఆశయాలు పూర్తిగా ప్రతిబింబించే విధంగా ప్రశ్నావళిని నింపుతారన్నారు. 8 సెక్షన్లలో 85 ప్రశ్నలతో కూడిన ప్రశ్నా వళి పూర్తి వివరాలతో నింపడం జరుగు తుందన్నారు. తదుపరి వారి యొక్క ఆదాయం, జీవనోపా దులు పెంపుదలకు వారి ఆసక్తికి అనుగుణంగా ఈ ప్రాంత భౌగోళిక పరిస్థితులు వనరులు, వాటి ద్వారా స్థానికంగా లభించే ఉపాధి అంశాలను క్రోడీకరించి అందుకు అనువైన అవకాశాలు కల్పనకు ప్రభుత్వ పరంగా చర్యలు చేపడతారన్నారు. ఇందుకు అవసరమైన మొబైల్ యాప్ సిద్ధం చేశారన్నారు. ఇప్పటికే ఆధార్ కార్డు, కుటుంబాలకు సంబం ధించిన మ్యాపింగ్ పూర్తయిం దన్నారు. సచివాలయ సిబ్బందితో నవంబర్ మొదటివారం నుండి జిల్లా వ్యాప్తంగా నైపుణ్య గణన ప్రక్రియ ఆరంభమవుతుందన్నారు గ్రామసచివాలయాలు, స్కిల్ డెవలప్మెంట్ శాఖ, సీడాప్, న్యాక్ విభాగాల సిబ్బంది నైపుణ్య గణన కార్యక్రమంలో పాలుపంచుకుంటారన్నారు. కార్యక్రమాన్ని స్కిల్ డెవలప్మెంట్ హెడ్ క్వార్టర్ నుంచి నిరంతరం పర్యవేక్షిస్తారన్నారు. పైలట్ ప్రాజెక్టులో ఏమైనా లోపాలు గుర్తించి నట్లయితే వాటిని సరిదిద్ది అన్నివొట్ల ప్రక్రియను ప్రారంభి స్తారన్నారు. యువతలో నైపుణ్యాలను గుర్తించి, అవసరమైన నైపుణ్యాభివృద్ధి అందించడం ద్వారా మెరు గైన ఉద్యోగావకాశాలు కల్పించడం నైపుణ్య గణన ప్రాజెక్ట ప్రధాన లక్ష్యమన్నారు వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిం చాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందన్నారు ప్రతి పాలిటెక్నిక్, ఐటీఐ పాసైన ప్రతి ఒక్కరు ఆ సంస్థ నుంచి బయటకు వచ్చిన వెంటనే ఉపాధి పొందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి హరి శేషు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి

క్రీడా మైదానంలో పనుల పరిశీలన

ప్రజాశక్తి–ఐ.పోలవరం

మండలకేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల,పి.ఎమ్.శ్రీ హైస్కూల్ ప్లస్,క్రీడా మైదానంలో జరుగుతున్న పనులను హైస్కూల్ ఛైర్మన్ బొలిశెట్టి వీర్రాజు,హెచ్.ఎం వీధి సురేష్ బాబు మంగళవారం పరిశీలించారు. పిఎమ్‌శ్రీ నిధులతో క్రీడా మైదానంలో వాలీబాల్ కోర్టు, లాంగ్ జంప్ ఫిట్ కోర్టులు ఏర్పాటులకు, ఆటస్థలం చదునుచేయడం వంటి పనులు పిఎమ్‌శ్రీ నిధులుతో పనులు జరుగుతున్నాయన్నారు. పిఎమ్‌శ్రీ నిధులు పాఠశాల అభివృద్ధికి ఎంతో లాభదాయకంగా ఉన్నాయని హెచ్ఎం సురేష్ బాబు తెలిపారు. వీరి వెంట పిన్నమనేని శివ వర్మ, మద్దిరెడ్డి కుమార్, ర్యాలీ సత్య ప్రకాష్, రాయపురెడ్డి బాబి, పీడీలు పోతుల సురేష్, వరసాల రవికుమార్ పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న హైస్కూల్ ఛైర్మన్ వీర్రాజు,హెచ్ఎం సురేష్ బాబు

బాణసంచా విక్రేతలు నిబంధనలు పాటించాలి : సిఐ

ప్రజాశక్తి - రామచంద్రపురం

దీపావళి టపాసులు అమ్మకందార్లు ప్రభుత్వం సూచించిన నిబంధనలు తప్పకుండా పాటించాలని రామచంద్రపురం సిఐ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక కత్తివేంటి పేర్రాజు పంతులు కళాశాల క్రీడా ప్రాంగణంలో ఏర్పాటుచేసిన దీపావళి దుకాణాల సముదాయాన్ని ఆయన పరిశీలించారు. ఫైర్ ఆఫీసర్ నాగేశ్వరరావు పోలీసు, ఫైర్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. దుకాణదారులతో సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు ప్రతి దుకాణం వద్ద ఇసుక, నీరు, అగ్నిమాపక పరికరాలు తప్పకుండా ఉంచాలని సూచించారు. పండగ కంటే ప్రాణాలు ముఖ్యమని దీనిని దుకాణదారులు, ప్రజలు గమనించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

బాణసంచా అమ్మకందారులతో మాట్లాడుతున్న సిఐ అశోక్ కుమార్

సరస్వతి శిశు మందిర్ అభివృద్ధికి సాయం

రూ.12 లక్షలు మంజూరు చేసిన కెనరా బ్యాంక్

ప్రజాశక్తి - మలికిపురం

లక్కవరం గ్రామం లోని సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల అభివృద్ధి పనులకి లక్కవరం కెనరా బ్యాంక్ ఫౌండర్, లక్కవరం ఛాంబర్ కామర్స్ అధ్యక్షుడు రుద్రరాజు గోపాల కృష్ణరాజు కొబ్బరికాయ కొట్టి మంగళవారం పనులు ప్రారంభించినారు. ఈ నిధులను కెనరా బ్యాంక్ ఎండి సిఇఒ కలిదిండి సత్య నారాయణ రాజు సిఎస్ఆర్ నిధుల నుంచి రూ.12 లక్షలు మంజూరు చేయించారు. గోపాలకృష్ణరాజు మాట్లాడుతూ విద్యార్థుల ందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సంద ర్భంగా గోపాల కృష్ణరాజు , బ్రాంచ్ మేనేజర్ రాజా జై రామ్‌ను కమిటీ సభ్యులు శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి నిధులు మం జూరు చేసిన కళిదిండి సత్యనారాయణరాజుకి విద్యా కమిటీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మంగెన వెంకట నరసింహారావు,ముదునూరి విష్ణుమూర్తి రాజు, మంగెన గౌరీనాథ్, నంద్యాల వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గోపాలకృష్ణరాజు, రాజా జై రామ్‌లకు సన్మానించిన కమిటీ సభ్యులు

'గుడ్ విల్' ఆధ్వర్యంలో మెగా ఆరోగ్య శిబిరం

546 మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - రాజోలు

గుడ్‌విల్ ఎడ్యుకేషనల్ అండ్ సోషల్ సర్వీస్ సోసైటీ (జిఇఎస్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మంగళవారం రాజోలు మండలం శివకోటి అంబేద్కర్ గురుకుల పాఠశాలలోని ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో 546 మంది విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ కందికట్ల చంద్ర శేఖర్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నీతి ఆయోగ్ ఆదేశాల మేరకు గత నెలలో శివకోడులో కార్యాలయం ప్రారంభించామన్నారు. రెండు దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ నందు విద్యా, ఆరో గ్యం సంబంధిత సోషల్ సర్వీస్ కార్యకలాపాలు నిర్వహించామన్నారు. కేంద్ర ప్రభుత్వ నీతి ఆయోగ్ ఆదేశాల మేరకు తమ స్వగ్రామంలో సేవ చేయడం సంతోషంగా ఉంద న్నారు. ఈ సంస్థ ఆరోగ్యం, విద్య, వృద్ధులకు, వితంతువులకు ప్రత్యేక సంరక్షణ, సంక్షేమ రంగాలలో తన సేవలను కొనసాగిస్తుందన్నారు. దానిలో భాగంగానే సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆరోగ్య శిబిరం నిర్వహించా మన్నారు.ఈ ఆరోగ్య శిబిరంలో గుడ్ విల్ సంస్థ డెంటల్ డాక్టర్ సుదీప్తి, డెర్మటాలజిస్ట్ డాక్టర్ సారా సిరిశ్రీ జాషువా, గైనకాలజిస్ట్ డాక్టర్ స్పందన, సైకియాట్రిస్ట్ డాక్టర్ శంకర రెడ్డి, కంటి వైద్యులు డాక్టర్ సల్మాన్ రాజుచే హెల్త్ చెకప్ నిర్వహించారు. తమ పిల్లలకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు పాఠశాల ప్రిన్సిపల్ లలిత కుమారి గుడ్‌విల్ సంస్థకు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ ఛైర్మన్ ఉమా మహేశ్వరరావు, సంస్థ ప్రోగ్రాం డైరక్టర్ పట్టపు శ్యామ్‌బాబు, సంస్థ కార్య దర్శి ఇంజేటి ప్రశాంతి, రోజా, బోర్డు మెంబర్లు డి.జాన్ పుల్లయ్య, ఈథ నెహెమ్యా, చంద్రమౌళి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

డిఇఒగా షేక్ సలీం బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

జిల్లా విద్యాశాఖాధి కారిగా షేక్ సలీంబాషా విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నగర పంచా యతీ పరిధిలోని జిల్లా కార్యాలయాల ప్రాంగణంలోని విద్యా శాఖా కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన సలీం బాషాకు కార్యాలయ ఉద్యోగులు, జిల్లా ప్రధానోపాధ్యా యుల సంఘం, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం మరియు మండల విద్యాశాఖ అధికారుల అసోసియేషన్ నాయకులు ఘనస్వాగతం పలికి దుశాలువా కప్పి సత్కరి ంచారు. అనంతరం డిఇఒ సలీం బాషా ఉపవిద్యా శాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ కార్యాలయం, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యాపరంగా జిల్లాను సమగ్రంగా అభివృద్ధి పథంలో నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపవిద్య శాఖ అధికారులు శ్రీపాద లక్ష్మీ నరసింహ ఫణి, గుబ్బల సూర్య ప్రకాష్ రావు, మండల విద్యాశాఖ అధికారుల అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బి.రమ ఇంశ్రీ, సెక్టోరల్ అధికారులు బివివి.సుబ్రహ్మణ్యం, డి.రమేష్ బాబు, పి.రాం బాబు, డాక్టర్ ఎంఎకె.భీమారావు, ఎంవివి.సత్యనారాయణ, జిల్లా సైన్స్ అధికారి జివిఎస్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న షేక్ సలీంబాషా

రక్తదానం ప్రాణదానంతో సమానం : రాజోలు సిఐ

ప్రజాశక్తి–రాజోలు:

రక్తాన్ని కృత్రిమంగా సృష్టించలేమని.. అందుకే రక్తదానం ప్రాణదానంతో సమానమని రాజోలు సిఐ నరేష్ కుమార్ అన్నారు. మంగళవారు రాజోలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రాజోలు ఎస్ఐ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన మెగా రక్తదాన శిబిరాన్ని సిఐ సందర్శించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రక్తదానం అన్ని దానాల్లోకెల్లా మిన్న అన్నారు. ప్రాణాపాయస్థితిలో వున్న వ్యక్తికి రక్తం ఇచ్చి ప్రాణం కాపాడడమంటే అంతకన్నా పరోపకారం ఏముంటుందని అన్నారు. అన్నదానం, విద్యాదానం చేయాలన్నా ప్రాణమున్నంత వరకే మనిషికే చేస్తామన్నారు. అలాంటి ప్రాణాలనే నిలబెట్టే మహత్తర దానం రక్తదానం అన్నారు. రక్తదానం సేవ మాత్రమే కాదు ప్రతి పౌరుడు బాధ్యతగా భావించాలన్నారు. సమయానికి రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అలాంటి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేస్తే మానవత్వమే మీకు పాదాభివందనం చేస్తుందన్నారు. రక్తదానం చేసిన పోలీసులకు, వివిధ స్వచ్ఛంద సంస్థలకు సిఐ అభినందించారు. కార్యక్రమంలో రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి ఎస్ఐలు, జనసేన నాయకులు కోళ్ల బాబీ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న సిఐ, ఎస్ఐలు, నాయకులు

గున్నేపల్లి అగ్రహారంలో 'పొలం పిలుస్తుంది'

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

మండలంలోని గున్నేపల్లి అగ్రహారం ఆర్‌బికె కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి రాము అధ్యక్షతన మంగళవారం పొలం పిలుస్తుంది రా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం వ్యవసాయంనకు సంబంధించి అమలు చేస్తున్న పథకాల గురించి రైతులు, కౌలు రైతులకు వ్యవసాయ అధికారులు వివరించారు. ప్రభుత్వ పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రాము విజ్ఞప్తి చేశారు. పంట అధిక దిగుబడిలో ఏమైనా సందేహాలు ఉంటే వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, వెటర్నరీ డాక్టర్, హార్టికల్చర్ అధికారులు, రైతులు, కౌలు రైతులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో రైతులతో మాట్లాడుతున్న సర్పంచ్ రాము

పాలగుమ్మిలో స్త్రీ నిధి సొమ్ము దుర్వినియోగంపై విచారణ చేస్తున్న ఎజిఎం

స్త్రీ నిధి సొమ్ము దుర్వినియోగంపై విచారణ

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

మండలంలో పాలగుమ్మిలో జరిగిన స్త్రీ నిధి సొమ్ము దుర్వినియోగంపై మంగళవారం సర్పంచ్ కుడిపూడి రామలక్ష్మి అధ్యక్షతన స్త్రీ నిధి అసిస్టెంట్ జనరల్ మేనేజర్(ఎజిఎం) ప్రసన్న లక్ష్మి జరిపారు. ఈ విచారణ లోరూ.6,01,432 దుర్వినియోగమైనట్లు గుర్తించారు. ఎజిఎం మాట్లాడుతూ పాలగుమ్మి-1కి సంబంధించి రూ.2,56,595, పాలగుమ్మి-2కు సంబంధించి రూ.3,44,837 మొత్తం రూ.6,01,432 దుర్వినియోగమైందన్నారు. 26 సంఘాలకు సంబంధించి జరిగిన దుర్వినియోగమైన సొమ్మును విఒఎలు బి.కనకమహాలక్ష్మి, జి.లావణ్య లు చెల్లించాల్సి ఉంటుందని లేని పక్షంలో వారికి నోటీసులు జారీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అనీష్ గౌడ్, ఉప సర్పంచ్ కాట్రు వసంత కుమార్, వార్డు మెంబర్ బొంతు ఈశ్వరరావు, మాజీ ఎంపిటిసి సభ్యులు గోసంగి రమణ, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ముగిసిన వెంకన్న బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి 12వ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం ముగిశాయి. స్వామివారికి చక్ర స్నానంఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి స్వామివారికి సంకల్పము, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, మహాశాంతి హోమము, మహాపూర్ణాహుతి చక్రస్నానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం నుంచి గౌతమి గోదావరి నదికి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను భాజా భజంత్రీలు, సన్నాయి మేళాల నడుమ ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో వేల సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల ఆఖరి రోజు కావడంతో పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకుని కార్యక్రమంలో పాల్గొన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు దంపతులు స్వామివారిని దర్శించుకుని బ్రహ్మోత్సవాల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయంత్రం స్వామివారికి విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, మహదాశీర్వచనము,ఏకాంత సేవ జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృ తిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బ్రహ్మోత్సవాల ముగి ంపు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

స్వామివారిని చక్రస్నానికి తీసుకెళ్తున్న అర్చకులు

పూర్ణాహుతి లో పాల్గొన్న ఎంఎల్ఎ దంపతులు

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు జరిగిన పూర్ణాహుతి కార్యక్రమంలో కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు దంపతులు పాల్గొన్నారు. . అనంతరం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దంపతులకు ఆలయ డిసి స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు చిత్రపటాన్ని అందజేశారు.

వ్యవసాయ, ఉద్యాన పంటలపై అవగాహన

ప్రజాశక్తి - అయినవిల్లి

ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ఉద్యానవన పంటలపై అవగాహన కలిగి ప్రకతి విధానాలు చేపట్టి వ్యవసాయాన్ని కాపాడుకోవాలని వైయస్సార్ ఉద్యానవన విశ్వవిద్యాలయం, అంబాజీపేట ప్రిన్సిపల్ మరియు శాస్త్రవేత్త డాక్టర్ ఎన్‌బివి.చలపతిరావు అన్నారు. మంగళవారం సిరిపల్లి ఎస్‌జెఆర్. పి ఉన్నత పాఠశాల 9, 10 తరగతుల విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిమ్మకాయల గణేశ్వర రావు, అగ్రికల్చర్ ఒకేషనల్ ట్రయినీ కుమారి ఎల్.కమల ప్రియ సారథ్యంలో వైఎస్ఆర్ వ్యవ సాయ, ఉద్యానవన పరిశోధనా కేంద్రాన్ని సందర్శించారు. కొబ్బరి, కోకో పంటల పెంపకం మీద అవగాహన కల్పించార. మొక్కలు పెరగడానికి ఎలాంటి వాతావరణం అవసరం, ఎలాంటి సేంద్రీయ ఎరువులువాడాలి, మిత్ర పురుగుల పెంపకం తదితర అంశాలను వివరించారుర. విద్యార్థులు తమకున్న సందేహాలను అక్కడ ఉన్న శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో జి.సాయిశ్రీనివాస్,ఎన్.పద్మావతి, జి.భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

అంబాజీపేట ఉద్యానవన పరిశోధన కేంద్రాన్ని సందర్శిస్తున్న విద్యార్థులు

అమ్మవారికి వెండి మకర తోరణం బహూకరణ

ప్రజాశక్తి - మామిడికుదురు

ఆదుర్రు సర్వమంగళ పార్వతీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి మాజీ సర్పంచ్, ఉపాధ్యాయుల కామేశ్వరి జగన్నాథశాస్త్రి దంపతులు మంగళవారం రూ.ఆరు లక్షలతో 8 కిలోల వెండి మకర తోరణం బహూకరించారు. దీనిని అర్చకులు వెంకటేశ్వర శర్మ, సుబ్ర హ్మణ్యేశ్వరశర్మలకు అందజేయగా వారు సంప్రోక్షణచేసి అమ్మవారికి అలంకరించారు.

మొగలికుదురులో టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి– మామిడికుదురు

మొగలికుదురు లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని స్వర్గీయ జాన సుబ్బకోటయ్య ఇంటి వద్ద మండలం టిడిపి అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. జెడ్‌పి మాజీ ఛైర్మన్ నియోజకవర్గ కన్వీనర్ నామన రాంబాబు పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గం సభ్యత్వ నమోదులో రాష్ట్రస్థాయిలో నెంబర్ వన్ స్థానంలో ఉండాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వర్దినేని బాబ్జి, అమలాపురం పార్లమెంటు కార్యనిర్వహక కార్యదర్శి సుదా బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో సేవలందించాలి

జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

మానవ సేవేమాధవ సేవగా భావించి మానవత్వంతో స్వచ్ఛంద సేవ, వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అంకిత భావంతో సేవలందించాలని కోనసీమ జిల్లా రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యులకు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ సూచించారు. మంగళవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా బ్రాంచ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ సమావేశం సభ్యు లతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక వాతావరణ సంక్షోభం, మానవ అత్యవసర పరిస్థి తులు విపత్తులో చిక్కుకున్న శరణార్థులకు దయతో కూడి న సేవలను రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అందించాలని బాధి తుల మన్ననలు పొందాలని కార్యవర్గానికి సూచించారు. ఆహార కొరత, ప్రకతి వైపరీ త్యాలు అంటు వ్యాధులతో అగ్ని ప్రమాదాలతో బాధపడు తూ ఉన్న పేద ప్రజానీకానికి సహాయం చేయుటలో క్రియా శీలకంగా రెడ్ క్రాస్ సేవలు ఉండాలని సూచించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రధాన దష్టి రక్తాన్ని సేకరించి ప్రాణదానం చేయడం, శరణార్థులకు మానవతా దక్పథంతో సేవలు అందించడంలో కార్యవర్గం పూర్తి సమన్వ యంతో పనిచేస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందాలని సూచించారు. ప్రకతి వైపరీత్యాలలో స్వచ్ఛంద సేవలు అనే విలు వలకు కట్టుబడి సమాజ హితం కోసం రెడ్ క్రాస్ కార్యవర్గం పని చేయాలని సూచిం చారు. రెడ్ క్రాస్ సేవల ద్వారా స్వీయ అవగాహన పెంపొం దించుకోవాలన్నారు. ప్రస్తుత తరం తరువాతి తరం మను గడకు అవసరమైన సాంకేతిక తను గురించి తెలియజేయడం ద్వారా యువతలో ఆత్మ విశ్వాసం, విచక్షణ శక్తిని పెం పొందించాలన్నారు. చిన్ననా టి నుండి సేవా భావం అలవర్చేందుకై జిల్లా విద్యా శాఖ అధికారి వారి ద్వారా జూని యర్ రెడ్ క్రాస్ సొసైటీలను విద్యార్థిని, విద్యార్థులతో నియమించడం జరుగుతుందన్నారు. యూత్ రెడ్ క్రాస్ సొసైటీలను కోఆర్డినే టర్ను నియమించి ఏర్పాటు చేయాలన్నారు. స్థానికంగా శిథిలమై ఉన్న రెడ్ క్రాస్ భవన స్థానే నూతన భవనానికి మం జూరైన నిధులతో నిర్మాణాని కి సహకారం అందించడం జరుగుతుందన్నారు. కొత్తపేట మండలం పలివెల గ్రామంలో ఉన్న స్థలంలో రక్త నిధి కేంద్రం ఏర్పాటుకు పూర్తి సహకారం అంది స్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రాథమిక చికిత్స వైద్య విధానాలు పాఠశాల కళాశాలలో విద్యార్థిని, విద్యా ర్థులకు నేర్పించాలని సూచిం చారు తెలిపారు. రాష్ట్ర రెడ్ క్రాస్ నుంచి మంజూరైన సంచార వైద్యవాహనం 104 సంచార వైద్య సేవలు తరహాలోనే వైద్య సేవలు అవసరాలు ఎక్కువగా ఉన్నచోట్ల వైద్యులు ఔషధాలు అందుబాటులో ఉన్న ఈ యొక్క సంచార వాహనాన్ని ఏర్పాటు చేయాలని రెడ్‌క్రాస్ చైర్మన్‌కు సూచించారు. ఇకపై రెండు మాసాలకు ఒకసారి సమావేశాలు నిర్వహించి పురోగతిని సమీక్షి స్తామన్నారు. సఖినేటిపల్లి లాకులు వద్ద గోదావరి హెడ్ వర్క్స్ నిరుపయోగంగా ఉన్న క్వార్టర్ల పాత భవనాలు రెడ్‌క్రాస్ సేవల కొరకు వినియోగించు కునేందుకు సంప్రదింపులు చేస్తామన్నారు. ఖాళీ అయిన జిల్లా కార్యదర్శి ఎంపిక కొరకు ముగ్గురు పేర్లు ప్రతిపాదిస్తే అందులో ఒకరిని ఎంపిక చేస్తామన్నారు. ధ్యక్షులు కోరు కొండ సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక జిల్లా రెడ్ క్రాస్ యూనిట్ ను ముందంజ లో నిలవడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రస్తుతం 432 మంది సొసైటీలో జిల్లా వ్యాప్తంగా సభ్యులుగా ఉన్నారన్నారు. మహాప్రస్థానం వాహన నిర్వహణకు సిబ్బంది నియమకానికి మార్గదర్శకాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ వారిని కోరారు. ఈ కార్యక్ర మం లో జిల్లా రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు పిన్నమరాజు వెంకటపతి రాజు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

రహదారి ప్రమాదాల నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం

కోనసీమ జిల్లా వ్యాప్తంగా రహదారి ప్రమాదాలు పొంచి ఉన్న ప్రాంతాలపై లైన్ డిపార్ట్మెం ట్ అధికారులు ప్రత్యేక ఫోకస్ పెట్టి నియంత్రణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశిం చారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశపు హాలులో జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం కమిటీ సభ్యుల తో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుతగా గత సమా వేశంలో తీర్మానించిన అంశాలపై కమిటీ సభ్యు లు తీసుకున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటే షన్ ద్వారా వివ రించారు. తొలుత ఆయన ఇంటిగ్రే టెడ్ రోడ్ యాక్సిడెంట్ సెంట్రల్ పోర్టల్ నందు గత మూడు నెలలుగా నమోదైన ప్రమాదాల సంఖ్య, తీవ్రత లను, పోలీస్, రవాణా, మెడికల్ అండ్ హెల్త్ ,ఆర్ అండ్ బి జాతీయ రహదారులు విభాగాలు తీసుకున్న నివారణ చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగు తున్న బ్లాక్ స్పాట్లు, జంక్షన్లు గుర్తించి నివారణ చర్యలు ఇంజనీర్ల సహ కారంతో చేపట్టాలని ఆదేశించారు రోడ్డు మార్జిన్లు బలోపేతం, మలుపుల వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా నివారణ చర్యలు చేపట్టడంతో పాటు హైమాస్క్ లైటింగ్ ఏర్పాట్లు, స్పీడ్ బ్రేకర్లు రేడియం స్టిక్కర్లు వంటి ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతూ ప్రమాదాలను పూర్తిగా నిలువరించాలని ఆయన స్పష్టం చేశారు. అవసర మైనచోట్ల వైద్య ఆరోగ్య శాఖ ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేయాలని, పాఠశాలల్లో రహదారి భద్రత క్లబ్బులు ఏర్పాటు చేసి రహదారి భద్రత ని యమాలు పై అవగాహన పెంపొందించా లన్నారు జిల్లావ్యాప్తంగా ప్రమాదాలు జరిగిన సందర్భంలో డీటెయిల్ యాక్సిడెంట్ రిపోర్ట్ సమర్పించిన యెడల ప్రమాదం జరగ డానికి గల కారణా లను అన్వేషించి మరలా ప్రమాదాలు పునరావతం కాకుండా పటిష్టమైన నివారణ చర్యలను చేపట్టాలన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగు తున్న బ్లాక్ స్పాట్లు జంక్షన్ లో వద్ద పటిష్ట మైన నిఘా వ్యవస్థలను ఏర్పాటు కారణాలను విశ్లేషించి నివారణ చర్యల ద్వారా ప్రాణనష్టాన్ని అరికట్టాల న్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పట్ల అప్రమత్తంగా వ్యవ హరించి మద్యం సేవించి వాహనాలు నడపకుండా పటిష్టమైన చర్యలు చేప ట్టాలన్నారు. పోలీస్ శాఖను ఆదేశించారు. రోడ్లు ఇరుకుగా ఉండి ప్రమాదాలు జరుగుతున్న చోట్ల రోడ్లను వెడల్పు చేయాలని ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. రహదారి భద్రతను పురస్కరించుకుని జాతీయ రహదారి భద్రత నియమాలపై స్కూళ్లు, కాలేజీల్లో ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. వివిధ శాఖలు అధికా రులు సమన్వయం వహించా లన్నారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అధికారులు తగు నివారణ చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి డి.శ్రీనివాసరావు, జాతీయ రహదారులు అథారిటీ ఆఫ్ ఇండియా టెక్నికల్ మేనేజర్ అమిత్ అన్సారి, ఆర్అండ్‌బి ఎస్ఇ బి.రాము, డిసిహెచ్ఎస్.కార్తీక్, డిఎం అండ్ హెచ్ఒ.ఎం.దుర్గారావు దొర, జాతీయ రహదారుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పుష్కర కాలువలో పడి యువకుడు మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మురారి గ్రామ శివారున ఉన్న పుష్కరకాలంలో సోమవారం రాత్రి ప్రమాదవశాత్తు పడి యువకుడు మృతి చెందాడు. మంగళవారం ఉదయం సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి కాలువలో పడిన ఇనపాల ధర్మరాజు(30) మృతదేహాన్ని బయటకు తీశారు. సోమవారం రాత్రి పెద్ద చెరువు వద్ద పొలంలోకి వెళ్లేందుకు ఆక్విడెడ్ వాల్ దాటుతుండగా, పుష్కర కాలవలో ప్రమాదవశాత్తు పడిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. సంఘటనా ప్రాంతాన్ని సిఐ వైఆర్‌కె.ప్రసాద్, ఎస్ఐ శివనాగు పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ తెలిపారు.

భార్యాభర్తలపై వ్యక్తి దాడి

ప్రజాశక్తి - ఐ.పోలవరం

జి.మూలపొలం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న యర్రగురువు గ్రామంలో పాతకక్షల నేపథ్యంలో ఒక వ్యక్తి మంగళవారం భార్యాభర్తలపై దాడికి పాల్పడ్డాడు. దీనిపై పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. గతంలో గంజా సత్యనారాయణ, గంజా రాధాకృష్ణ కుటుంబాల మధ్య గతంలో పాత కక్షలు ఉన్నాయి. అయితే మంగళవారం రెండు నివాసాల సరిహద్దులో ఉన్న కొబ్బరి చెట్టు ఆకు గంజా సత్య నారాయణ ఇంటిపై వాలింది. దీంతో రెండు కుటుంబాల వారి మధ్య మాటామాటా పెరిగింది. గంజా రాధాకృష్ణ కోపోద్రిక్తుడై అక్కడ ఉన్న గంజా సత్య నారాయణ దంపతులు పైదాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనతో సత్యనారాయణ తీవ్ర గాయాలపాలయ్యాడు. అతని భార్య స్వల్పంగా గాయపడింది. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. గాయపడిన భార్యాభర్తలను యానాం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నిందితుడు జి.రాధాకృష్ణను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఐ.పోలవరం ఎస్ ఐ నాగార్జున రెడ్డి తెలిపారు.

అక్రమ బాణసంచా నిల్వలపై కేసు

ప్రజాశక్తి - మామిడికుదురు

ఒక ఇంటో నిల్వ ఉంచిన అక్రమ బాణాసంచా నిల్వలను మంగళవారం పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. నగరం మొల్లేటి వారి మెరక లో మొల్లేటి మోహన సతీష్ ఇంటిలో ఈ విధమైన జాగ్రత్తలు తీసుకోకుండా, అనుమతులు లేకుండా అక్రమ బాణసంచా నిల్వలు ఉంచారు. నగరం పోలీ సులు అక్రమ బాణసంచా నిల్వలపై మంగళవారం దాడి చేశారు. ఈ దాడిలో రూ. 35వేలు విలువగల సరుకు సీజ్ చేసి బాణసంచా నిల్వఉంచిన వ్యక్తిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని ఎస్ఐ చైతన్య కుమార్ తెలిపారు.

బాణసంచా సామగ్రి స్వాధీనం

ప్రజాశక్తి - కాజులూరు

అనధికారికంగా నిల్వచేసిన బాణసంచాను స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు గొల్లపాలెం ఎస్ఐ మోహన్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలోని కోలంక గ్రామంలో రెండు ప్రదేశాల్లో బాణసంచాను నిల్వ చేసినట్లు అందిన సమాచారంతో దాడి చేసి రూ.48,500 విలువ గల బాణసంచాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బాణాసంచా అనాధికారికంగా ఎక్కడైనా కొనుగోలు అమ్మకాలు జరిగినట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

వ్యక్తి మృతిపై కేసు నమోదు

ప్రజాశక్తి - పెరవలి

ఘర్షణలో గాయపడిన వ్యక్తి మృతి చెందడంతో, మృతిని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని నిడవోలు సిఐ తిలక్, ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. పెరవలి మండలం కొతపల్లి అగ్రహారం గ్రామానికి చెందిన వరసాల నాగరాజు(40) కుటుంబ తగాదాల నేపథ్యంలో భార్యాపిల్లలకు దూరంగా ఉంటున్నారు. తల్లితో కలిసి జీవిస్తున్నాడు. నాగరాజు, ఏలూరి ప్రసాద్ స్నేహితులు. ఈ నెల 27వ తేదీ మధ్యాహ్నం ఏలూరి ప్రసాద్ నాగరాజు ఇంటికి వచ్చాడు. నాగరాజు జేబులో రూ.300 తీసుకుని వెళ్లిపోయాడు. డబ్బులు విషయమై అడగడానికి గ్రామంలో పంచాయతి చెరువు వద్ద ఉన్న ప్రసాద్ దగ్గరకు నాగరాజు వెళ్లాడు. డబ్బులు విషయమై ఇరువురి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ప్రసాద్ దాడిలో నాగరాజు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానిక ఆర్ఎంపి వైద్యుని వద్దకు అతన్ని తీసుకెళ్లారు. 28న పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. నాగరాజు తల్లి వరసాల దానమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల నమోదు

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగి పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం రాత్రి నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఐదు కేసులు నమోదు చేసినట్లు కోరంగి ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. పట్టుబడిన వారిపై చర్యలు తీసుకున్నట్లు ఆయన అన్నారు. ఈ డ్రైవ్‌లో అడిషనల్ ఎస్ఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

40 పశువులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని ఖండవల్లిలో మంగళవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశుగణ సంస్థ, జిల్లా పశుగణ అభివృద్ధి సంస్థ పెంటపాడు ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 40 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొవ్వూరు పశు సంస్థ జిల్లా ఉపసంచాలకులు డాక్టర్ ఎస్.సత్యనారాయణ, విశిష్ట అతిథిగా ఉపసంచాలకులు డాక్టర్ జి.జేసురత్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు 21వ పశుగణన వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు అనంతరం పశుగణన ప్రాముఖ్యత గురించి పాడి రైతులకు వివరించారు. వివిధ ప్రభుత్వ పథకాలు వాటి వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పశు ఆరోగ్య సంస్థ ఉప సంచాలకులు, సహాయ సంచాలకులు డాక్టర్ వి.రుషి ప్రసాద్, సర్పంచ్ పులిదిండి నాగరాజు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ రవివర్మ, వైస్ ప్రెసిడెంట్ అతికాల శ్రీను, ఎంపిటిసి సభ్యులు బి.వెంకటేశ్వర్లు పశు వైద్యులు డాక్టర్ చరణ్, డాక్టర్ సల్మా, డాక్టర్ శ్రీనివాస్ వర్మ పాల్గొన్నారు.

వికెవి ప్రభుత్వ కళాశాల్లో వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

డిగ్రీ కళాశాలలో వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - కొత్తపేట

కొత్తపేట వికెవి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'ఆధునిక సమాజంలో పోలీసుల పాత్ర' అనే అంశంపై మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కెపి.రాజు తెలిపారు. కొత్తపేట ఎస్ఐ జి.సురేంద్ర కళాశాలను సందర్శించి మాట్లాడుతూ ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వనున్నట్లు చెప్పారు. అనంతరం వీరిని జిల్లా స్థాయి లో నిర్వహించనున్న పోటీలకు పంపనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కె.సత్యనారాయణ కెఎస్ఎన్.ప్రసాద్, డి.కావ్య, ఎంవివి.జానకిరామ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.20,100 విరాళం

ప్రజాశక్తి - అయినవిల్లి

దాతకు చిత్రపటం అందిస్తున్న అర్చకులు

అయినవిల్లి విఘ్నేశరస్వామి ఆలయంలో నిత్యాన్నదానానికి దాత విరాళం మంగళవారం అందజేశారు. నిడదవోలు మండలం మునిపల్లి గ్రామానిక చెందిప దొడ్డపనేని భారతి కుటుంబ సభ్యులు విఘ్నేశ్వర స్వామిని దర్శించికుని ఆలయంలో పూజలు చేశారు. అనంతరం నిత్యాన్నదాననిధికి రూ.20,100 విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ సతీష్ రాజు తెలిపారు వీరికి ఆలయ అర్చకులు స్వామి వారి చిత్రపటమును బహూకరించారు.

రామచంద్రపురం ఆర్‌డిఒగా దేవరకొండ అఖిల

ప్రజాశక్తి - రామచంద్రపురం

దేవరకొండ అఖిల

రామచంద్రపురం రెవెన్యూ డివిజనల్ అధికారిగా దేవరకొండ అఖిల నియమితులయ్యారు. ఈ మేరకు ఆమె మంగళవారం సాయంత్రం పదవి బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు జిల్లా చీరాల నుంచి ఆమె బదిలీపై రామచంద్రపురం వచ్చారు. అంతకుముందు ఇక్కడ పని చేసిన ఆర్‌డిఒ కైసర్ భాను తాడేపల్లికి బదిలీ అయ్యారు. .

మురమండలో వైద్యశిబిరం ఏర్పాటు

ప్రజాశక్తి- కడియం

సీజనల్ వ్యాధుల్లో భాగంగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు, స్థానిక ప్రజాప్రతినిధుల సూచనల మేరకు మంగళవారం మురమండలో వైద్య శిబిరాన్ని నిర్వహి ంచారు. కడియపులంక పిహెచ్‌సి వైద్యులు ఎన్.జెస్సీసుప్రియ ఆధ్వర్యంలో 54 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వరంతో ఉన్న ఇద్దరిని గుర్తించి, డెంగీ, మలేరియా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్తిపాటి రామారావుచౌదరి, వట్టికూటి జానకిరామయ్య, అయినవిల్లి వెంకటేశ్వర్లు, దేవళ్ల రామ్మోహనరావు, పంచాయతీ కార్యదర్శి ఆర్.సత్యనారాయణ, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

అవినీతి రహిత భారతదేశమే లక్ష్యం

ప్రజాశక్తి - కడియం

లంచం తీసుకున్న, ఇచ్చినా నేరమనే సంగతి అందరూ గ్రహించాలని, అవినీతి రహిత భారతదేశమే అందరి లక్ష్యం కావాలని కడియం యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఆర్.సుభాష్ అన్నారు. కడియం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో హెచ్ఎం టి.సత్య నారాయణ అధ్యక్షతన మంగళవారం అవినీతికి వ్యతిరేకంగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అవినీతిలో దేశం 96వ స్థానంలో ఉందన్నారు. అవినీతి రహిత భారత దేశంగా తయారు చేయాల్సిన బాధ్యత అం దరిపైనా ఉంద న్నారు. ఈ మేరకు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఉపాధ్యాయులు గొల్లపల్లి సత్యనారాయణ, పి.శ్రీవెంకటదుర్గ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు నవంబర్ ఒకటిన బహుమతులు అందజేస్తామని బ్యాంక్ మేనేజర్ సుభాష్ తెలిపారు. ఉపాధ్యాయులు బి.సువర్ణవేణి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది

ప్రజాశక్తి - తాళ్లపూడి

తమ సంస్థ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలకు వివిధ రూపాల్లో సహాయ సహకారాలు అందిస్తున్న దాతల ఔదార్యం మరువలేనిదని దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ప్రతినిధి ప్రత్తిపాటి అభేడ్నగో అన్నారు. విజయవాడలో సుదీక్షన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత కృత్రిమ అవయవాల మెజర్మెంట్ క్యాంపునకు ఉభయగోదావరి జిల్లాలో వివిధ ప్రాంతాలకు చెందిన 40 మంది వికలాంగులను తీసుకెళ్లామన్నారు. దీనికి పలువురు దాతలు సహకరించారని తెలిపారు. ప్రత్యేక బస్సులో వికలాంగులను తరలించామన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత కానూరు జట్టు

ప్రజాశక్తి - పెరవలి

ఖండవల్లిలో సైపరెడ్డి గిరిధరరావు స్మారక క్రికెట్ టోర్నీ విజేతగా కానూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల జట్టు నిలిచింది. సర్వోదయ హైస్కూల్లో ఈ టోర్నీని నిర్వహించారు ఈ సందర్భంగా విజేతలను సర్పంచ్ భావన మధుపూర్ణచంద్, హెచ్ఎం రామాంజనేయులు, ఎస్ఎంసి చైర్మన్ మెల్లిమి శ్యామ్‌సుందర్, వైస్ చైర్ పర్సన్ ఎం.శ్రీలక్ష్మి, ఇన్‌ఛార్జి హెచ్ఎం విజయకుమార్ తదితరులు అభినందించారు

పలు చోట్ల రెవెన్యూ గ్రామసభలు

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఆలమూరు తహశీల్దార్ కెజె. ప్రకాష్ బాబు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో మంగళవారం పలు చోట్ల రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పాల్గొని అర్జీలు స్వీకరించారు.

ఆలమూరు: రైతులు తమ భూ సమస్యలపై గ్రామ రెవెన్యూ సభలను తప్పక సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కెజె.ప్రకాష్ బాబు అన్నారు. బడుగువానిలంక పంచాయతీ వద్ద ఆయన ఆధ్వర్యంలో సిబ్బందితో గ్రామ రెవెన్యూ సభ మంగళవారం నిర్వహించారు. ఇందులో రైతులు తమ భూ సమస్యలపై 30 ఫిర్యాదులు దరఖాస్తుల రూపంలో అందజేశారు. అలాగే 20 ఫిర్యాదులు మాత్రం మా భూములు నదీపాదంలో కలిసిపోయాయని చెబుతున్నారని వాటికి సర్వే చేయించి అందజేయవలసిందిగా రైతులు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు ఐదు రకాలుగా ఉన్నాయన్నారు. అవి జాయింట్ ఫీల్డ్ విభజన, పట్టాదారు పేరు నమోదు, జాయింట్ ఫీల్డ్ మ్యుటేషన్, విస్తీర్ణం నందు వ్యత్యాసం, సర్వేనెంబర్ కొర్లేషన్ సవరణగా ఉన్నాయి. వీటి కొరకు ఫిర్యాదు దారులు దరఖాస్తుల రూపంలో అందజేయగా స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాలూరి గోవిందరాజు, దూలం రాంబాబు, పడాల అమ్మిరాజు, ఆర్ఐ రామాయమ్మ, మండల సర్వేయర్ ప్రభావతి, కార్యదర్శి ఎం.విజయారెడ్డి, గ్రామ వీఆర్వోలు, సర్వేయర్లు, పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుందని రైతులు వినియోగించుకోవాలని తహశీల్దార్ పి.చిన్నారావు అన్నారు. మంగళవారం మండలంలోని వాకతిప్ప గ్రామపంచాయతీ కార్యాల వద్ద గ్రామ సర్పంచ్ కొరిపెల్ల వెంకట నాగ ప్రవంతి అధ్యక్షతన జరిగిన రెవెన్యూ గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. భూ సర్వే లో లోపాలు న్నట్లయితే రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ గ్రామ సభలో రైతుల నుంచి వివిధ సమస్యల పై దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపిటిసి కుంచే ప్రసన్నకుమార్, గ్రామ విఆర్ఓ ఉమామహేశ్వరరావు, గ్రామ పెద్దలు, రైతులు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

వాకతిప్ప గ్రామ సభలో మాట్లాడుతున్న తహశీల్దార్ పి.చిన్నారావు

అర్జీలు స్వీకరించిన అధికారులు

నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పునరుద్ధరించిన నీటి వినియోగదాల సంఘాలు ఎన్నికలు పారదర్శకంగా నిర్వహిం చాలని ఆయా శాఖల సిబ్బందిని జెసి టి.నిషాంతి అధికారులను ఆదేశించారు. మంగళ వారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు నీటి వినియోగ దారుల సంఘ ఎన్నికలపై అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. జెసి మాట్లాడుతూ భూ యజమానులు గుర్తింపు ఓటరు జాబితా తయారీ మొదటి స్థాయిలో నీటి వినియోగదారుల సంఘా లు ఎన్నికలు రెండవ దశలో డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఎంపిక మూడో దశలో ప్రాజెక్ట్ కమిటీ ప్రక్రియలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలపై క్షుణ్ణంగా అవగాహన పెంపొందించుకుని ఎన్నికల నిర్వహణ ప్రక్రియను పారదర్శకంగా సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. మండపేట తహశీల్దార్ తేజేశ్వరరావు సమగ్ర మైన అవగాహనను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు పెంపొందించారు. కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఒ వి.మదన్మోహన్‌రావు, ఆర్‌డిఒ కె.మాధవి, పి.శ్రీకర్, డి.అఖిల, జల వనరుల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాసరావు, వివిధ శాఖకు చెంది ఎన్నికల నిర్వహణకు నియమించిన అధికా రులు సిబ్బంది పాల్గొ న్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

ప్రజాశక్తి - కొత్తపేట

ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే అన్ని గ్రామాలలో ప్రారంభించారని వ్యవసాయ అధికారులు రైతులకు తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. కొత్తపేట మండలం లోని అవిడి మరియు వాడపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి పి.పద్మలత అధ్యక్షతన నిర్వహించారు. వ్యవసాయాధికారి మాట్లాడుతూ వారంలోని ప్రతి మంగళ, బుధ వారాల్లో రోజుకి రెండు గ్రామాల చొప్పున మండలం అంతా ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ, పశువిజ్ఞాన, రెవెన్యూ మరియు అనుబంధ శాఖలకు సంబంధించిన అధికారులు మరియు శాస్త్రవేత్తలు క్షేత్ర స్థాయిలో పర్యటించి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని వాటికి పరిష్కార మార్గాలు సూచిస్తారని తెలియజేశారు. కార్యక్రమం లో గ్రామ టిడిపి అధ్యక్షులు సూరవరపు రామకృష్ణ, రైతులు ముదునూరి రామకృష్ణంరాజు, చిక్కం శ్రీను తదితరులు పాల్గొన్నారు,

అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి- అల్లవరం

దీపావళి పండుగ నేపథ్యంలో బాణసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి అని అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అల్లవరం ఎస్ఐ హరీష్ కుమార్ తెలిపారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ ప్రభుత్వం నిర్దేశించిన స్థలాల్లో తప్ప ఇంకెక్కడా బాణసంచా అమ్మకాలు సాగించకూడదన్నారు.

సొసైటీ కృషి అభినందనీయం

ప్రజాశక్తి - కొవ్వూరు

కొవ్వూరు రామా సొసైటీ ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు ప్రజలకు అవసరమైన వస్తువులను తక్కువ ధరకు అందించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది తక్కువ ధరకు ప్రజలకు దీపావళి టపాసులు అందిస్తున్న విధంగానే ఈ ఏడాదీ సొసైటీ ఏర్పాటు చేసిన టపాసుల అమ్మకాల స్టాల్‌ను ఎంఎల్ఎ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగానే సొసైటీ ఆధ్వర్యంలో నడవనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ఎమ్మెల్యే ప్రారం భించారు. రైతుల అభివృద్ధి కోసం మరిన్ని సేవలు అందించాలన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మద్దిపట్ల శివరామకృష్ణ, కంఠమణి రామకృష్ణ, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SUBRAHMANYAM DINTAKURTI, S/o. NARAYANA, D.No. 79-18-18/1, Omkar Street, Tilak Road, Rajahmundry Urban, E.G.District, A.P. I have changed my name from **DENTAKURTHI SUBRAHMANYAM** (Old Name) to **SUBRAHMANYAM DINTAKURTI,** (New Name). Hence forth I am being called **SUBRAHMANYAM DINTAKURTI,** S/o. Narayana for all purpose.

సర్టిఫికెట్లు పోయినవి

అల్లూరి జిల్లా, రాజవొమ్మంగి మండలం, జడ్డంగికి చెందిన ముంగారి ఆశిష్ పౌల్, తండ్రి: శ్రీనివాసరావు అనే నాకు చెందిన పదో తరగతి మార్కులు జాబితా నెంబర్: 2008135352 మరియు ఇంటర్ మార్కులు జాబితా నెంబర్: 2203228278, ఒరిజినల్ సర్టిఫికెట్లు 21-10-2024వ తేదీన జిరాక్స్ నిమిత్తం ఏలేశ్వరం బాలాజీ చౌక్ సెంటర్‌కు తీసుకురాగా పోయినవి. ఆచూకీ తెలిసినవారు ఈ దిగువ చిరునామాకు తెలియజేయగలరు.

ముంగారి ఆశిష్
తండ్రి: శ్రీనివాసరావు, జడ్డంగి
రాజవొమ్మంగి మండలం
సెల్: 94928 28081

In the Court of the Hon'ble IInd Addl. Dist. Court, Amalapuram
I.A. No. 634 of 2024 in O.S. No. 12 of 2024

Between:
1. Gottumukkala Venkata Sathya Siva Durga Deepak Chakravarthy, S/o. Prabhakar, D.No. 4-2-1, KNF Road, Amalapuram.
2. Gottumukkala Sravani, W/o. Venkata Sathya Siva Durga Deepak Chakravarthy, D.No. 4-2-1, KNF Road, Amalapuram.

...Petitioners/ Plaintiff

Vs

Veerabhadra Sri Ravikanth, S/o. Veerabhadra Janardhan Gupta, Hindu, Doctor, age 43 years, D.No. 5-193/102, Kamanagaruvu, Amalapuram Rural Mandal - 533 201

...Respondent/ Defendant

The above named petitioners/ plaintiffs has instituted the above I.A. No. 634 of 2024 seeking attachment of property and O.S. No. 12 of 2024 for recovery of the suit amount against you, and the same stands posted **to 29-11-2024 at 10.30 AM** for your appearance. You are hereby required to appear personally or through advocate attend before this Hon'ble Court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

//By the orders of the Hon'ble Court//

D.V.V.S.MURTHY
Amalapuram Advocate, Amalapuram
Dt.19-10-2024 Cell: 9848344577

మహారాజశ్రీ పిఠాపురం అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P.34/2023 in O.S. 262/2019

Between
తమిలిశెట్టి భవానిరెడ్డి ... వాది / DHr
మరియు
కోశెట్టి అప్పారావు ... ప్రతివాది / JDr

To
కోశెట్టి చిన అప్పారావు @ అప్పారావు, S/o. అమ్మోరు, 60 సంగులు హిందు, C/o. ఆర్. సుచరిత, డోర్ నెం. 69-1-29/2, 1వ అంతస్తు, గణపతి వైన్స్ వెనుక, దేవి నగర్,-2, న్యూ గైగోలుపాడు, కాకినాడ, కాకినాడ రూరల్ మండలం

పై నెంబరు E.P. గ్రంధమునకు సంబంధించి JDr యొక్క అప్పియరెన్స్ నిమిత్తం **ది. 5-11-2024**వ తేదీ వాయిదాగా అయి ఉన్నది. కాబట్టి మీరు ఆ రోజు **ఉదయం గం.10.30 నిగులకు** శ్రీ కోర్టువారి ఎదుట స్వయముగా గాని, లేదా మీ అడ్వకేట్ ద్వారా గాని శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీరు సంజాయిషీ దాఖలు చేసుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షముగా తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)

కాకినాడ **R.V. Ramana Rao,**
28-10-2024 Advocate, Pithapuram

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు Kolli Visalakshmi, W/o.(Late) Kolli Koteswara Rao, SBI Colony, Rajendra Nagar, కాకినాడ నివాసి, ఇచ్చిన వివరణ ప్రకారం ది.15-10-2024వ తేదీన ఉదయం సుమారు 10 గంటల సమయంలో నా క్లయింటు వారి ఇంటి నుండి రమణయ్యపేటలో గల సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు ఆటోలో వెళుతున్న సమయంలో ఆమె చేతిలో ఉన్న చందన బ్రదర్స్ చేతి సంచి మార్గ మధ్యలో ఎక్కడో పోయినది. ఆ సంచిలో వారి యొక్క భర్త గారు అయిన (Late) Kolli Koteswara Rao గారికి చెందిన కాకినాడ రూరల్ మండలం, రామేశ్వరం గ్రామ పంచాయతీకి చెందిన పాత సర్వే నెం.62/1, టౌన్ సర్వే నెం.64/2లో గల ఖాళీ స్థలం చ.గ.318లు యొక్క ఒరిజినల్ దస్తావేజు నెం.1876/1988 మరియు ఇతర కాగితాలు వున్నవి. వాటి గురించి ఆమె ఎంత వెదికినా దొరకలేదని తెలియ జేసినారు. ఆ ఒరిజినల్ దస్తావేజులు వారికి ముఖ్యమై వున్నందున ఇది ఎవరికైనా దొరికిన యడల ఈ క్రింది అడ్రసుకు అందజేయవలసినదిగా కోరుచున్నాను.

విడియాల శివప్రసాద్, అడ్వకేట్
మెయిన్‌రోడ్, రాయుడుపాలెం,
కాకినాడ కాకినాడ రూరల్ మండలం.
తేది:29-10-2024 సెల్: 99487 51642

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 884/2022

Between:
State Bank of India, R.A.S.M.E.C.C.C. & S.A.R.C., Danavaipeta, Rajahmundry, Rep. by its Manager, S.A.R.C. wing ***...Plaintiff***

AND

Pedaprolu Satyaveni Durga, D/o. V.Venkateswara Rao, D.No. 19-3-14, Ramachandrarao peta, Rajahmundry, East Godavari District ***...Defendant***

పై నెంబరు దావాలో రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 08-11-2024 సంగరం తేదీ ఉదయం 10.30 నిగులకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

డి.సుజాత, అడ్వకేట్
రాజమండ్రి ప్రకాష్‌నగర్, రాజమండ్రి
29-10-24 సెల్:8317648715